19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు : 8



### సమన్వయంతో

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

◆జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

మార్చి 10 నుండి 22 వరకు నిర్వహించనున్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన, దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ఇందుకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులతో నిర్వహించిన జాతర సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...ధర్మపురి బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బందులు కలుగకుండా, సమస్యలను అధిగమిస్తు, గత అనుభవాల ఆధారంగా పని చేయాలని సూచించారు.వేసవి కాలం మొదలవుతున్నందున భక్తులకు మంచి నీరు, మినరల్ వాటర్, మజ్జిగ ప్యాకెట్లు, భోజన ఏర్పాట్లు చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తూ బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఆర్వో ప్లాంట్, వాటర్ క్యాన్ల ను వినియోగించు కోవాలని సూచించారు. కళ్యాణానికి మంత్రులు, ప్రముఖులు రావడం సెంటిమెంట్ గా ఉందని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో తెల్లవారి నుండే కాలువల పరిశుభ్రం, పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. విద్యుత్ దీపాలు, నిరంతర సరఫరా, పారిశుద్ధ్య సక్రమ నిర్వహణ కొరకు పారిశుధ్య అదనపు సిబ్బందిని నియమించాలని, రైస్ మిల్లర్లు, వర్తక వ్యాపార సంఘాల వారుఏటా అన్నదానం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఏడు కూడా అవసరమైన సహకారాలను అందించాలని కోరారు.శాఖల వారిగా చేయవలసిన కార్యక్రమాలను మరింత ఉత్సహంగా, వైభవంగా నిర్వహించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రవాణాశాఖ తరపున

2లో

### ప్రపంచస్థాయి మౌలిక వసతుల

## అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

◆ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** హైదరాబాద్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం రూ.15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.గురువారం నాడు గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని సిఎం రేవంత్ రెడ్డితో కలసి ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్తు వాహనాల ఉత్పత్తి కేంద్రంగా, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగాలతో పాటు మూసీ పునరుజ్జీవన పథకం ద్వారా ఈ నగరం సుస్థిరాభివృద్ధికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందని శ్రీధర్ బాబు చెప్పారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో హైదరాబాద్ అనుబంధం మూడు దశాబ్దాల నాటిదని, తాజాగా 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన భవనం నిర్మించడం ద్వారా తన అంకితభావాన్ని చాటుకుందని ఆయన ప్రశంసించారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే హైదరాబాద్ ను అతిపెద్ద డేటా సెంటర్ల హబ్ గా మారుస్తోందని కొనియాడారు. 'ఏఐ సిటీలో తమ కృత్రిమ మేధ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించడం మా ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం. సాంకేతిక దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్య నాదెళ్ల, అడోబ్ సిఇఓ శంతను నారాయణ్ లను ప్రపంచ టెక్నాలజీకి అందించిన



2లో

## రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దని, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సహకరించాలని, కులగణనలో వివరాలు ఇవ్వని వారికి మరో అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని, ఫిబ్రవరి 16 నుండి 28 వరకు జరిగే సర్వేలో వివరాలు ఇవ్వాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కులగణన సర్వే చేశామన్నారు. ప్రభుత్వం చేసిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనక వారి వివరాలు ఇవ్వలేదని, వారి వివరాలు నమోదు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి మరో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీమన్నారు. ఇటీవలే నిర్వహించిన సర్వేలో పాల్గొనని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లు తమ వివరాలు ఇవ్వాలని, బిసి కులగణనపై వివిధ రాజకీయ పార్టీలు మాట్లాడుతున్న మాటలు కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని హితవు పలికారు. బలహీనవర్గాలకు రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అసెంబ్లీలో బిల్లు ఆమోదించిన అనంతరం కేంద్రంలో ఎన్డిఎ ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లును ఆమోదించి రాజ్యాంగ

2లో

### ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

## విధులకు సిద్ధంగా ఉండాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

◆ఆర్ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. అందువల్ల ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కర దీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా చదవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు

2లో

## ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

**మొదటి పేజీ తరువాయి...**ఘనత ఈ నగరానిది. నూతన ఆవిష్కరణలకు మూలస్థంబంగా స్థానం సంపాదించుకుంది. ప్రపంచంలోని ప్రతి మూలన జరుగే సాంకేతిక విప్లవానికి ఈ నగరం ఏదో రకంగా భాగస్వామిగా ఉంటోంది. ఇక్కడితో మేం సంతృప్తి చెందడం లేదు. ఇది ఒక ఆరంబం మాత్రమే కాదు. సుధీర్ఘ ప్రస్థానానికి రహదారులు వేస్తున్నాం. 52 ప్రపంచస్థాయి పరిశోధన కేంద్రాలు, 30కి మించిన విశ్వవిద్యాలయాలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సులు, 60 లక్షల మంది ఉత్సాహం ఉరకలెత్తే శ్రామికశక్తితో హైదరాబాద్, తెలంగాణా వెలుగులీనుతోంది. 90 లక్షల ఇళ్లను డిజిటల్ కనెక్టివిటిలోకి తీసుకొస్తున్నాస్తున్నాం' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.

## సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి - చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులు అధికారులను ఆదేశించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు కలెక్టర్ గారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ,అశోకకుమార్, డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్ దార్ కృష్ణ చైతన్య, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు యజమానులు, వర్తక, వ్యాపార సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సేవకులు, నాయకులు, పాల్గొన్నారు.

## రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దు

**మొదటి పేజీ తరువాయి...**సవరణ చేసేలా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలు కృషి చేయాలన్నారు. రిజర్వేషన్లు మతంతో ముడిపెడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా బిసిలకు 42 శాతం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కాంగ్రెస్ అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డి సమావేశం నిర్వహిస్తారని, ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కల్లేపెల్లి దుర్గయ్య, కొత్త మోహన్, కమటాల శ్రీనివాస్, జిల్లా గంగాధర్, గుంటి జగదీశ్వర్, నక్క జీవన్, భీరం రాజేష్, గుండా మధు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేద్దాం

**చురకలు ప్రతినిధి,జగిత్యాల , ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో గల స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గురు వారం రోజు సాయంత్రం వేళలో.. జరిగిన సమావేశం యందు.. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. యస్సీ వర్గీ కరణ పేరుతో మాలలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘం ఫిబ్రవరి 14వ తేది శుక్ర వారం రోజు జరిగే తెలంగాణ రాష్ట్ర బందు నకు సంబందించిన పిలుపు మేరకు మండల ప్రజలంతా తెలంగాణ రాష్ట్ర బందు నకు సహకరించాలని ఇబ్రహీం పట్నం మండల శాఖ మాల సంఘం అధ్యక్షుడు దేవా నందం ఇబ్రహీం పట్నం మండల వాసులను కోరారు.. రిజర్వేషన్ల ద్వారా మాలలు, మాదిగల కంటే ఎక్కువగా లాభ పడ్డారని, గుంజుకు తింటున్నారని మాపై నిందలు వేసిన మంద కృష్ణ మాదిగ మమ్మల్ని నిందించే వాళ్ల సంఘం వారు ఆది నిజమని నిరూపిస్తే వాళ్లకు మా తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఇరవై ఐదు లక్షల రూపాయల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే కదా దానికి మేము కూడా కట్టు బడి ఉన్నామని తెలుపుతూ.. కేవలం యస్సీ వర్గీ కరణ పేరుతో మంద కృష్ణ తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అన్నదమ్ముల లాగా కలి సున్న రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి స్వ లాభం పోందు తున్నాడు అని వారు తెలిపారు. యస్సీ వర్గీ కరణ పేరుతో యస్సీ లలో ఉన్న ఇతర ఉప కులాలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలుపుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల తరపున తెలంగాణ రాష్ట్ర బందు కార్యక్రమానికి పిలుపును ఇస్తున్నామని ఇబ్రహీం పట్నం మండల ప్రజలంతా దీనికి సహకరించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, ఇబ్రహీం పట్నం మండల శాఖ ఉపాధ్యక్షుడు కారం ఇంద్రయ్య, తెలంగాణ రాష్ట్ర శాఖ సీనియర్ నాయకుడు గుజ్జరి ప్రకాష్, భోల్లం మురళి, లక్కం శ్రీనివాస్ లతో పాటు, ప్రజా ప్రతినిధులు, యువత, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తులను పెంచడమే లక్ష్యం

**-రక్షణ ,నాణ్యతతో కూడిన ఉత్పత్తులపైనే ప్రత్యేక దృష్టి**
**-సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్**
**-పరిశ్రమ మనుగడ కోసం కోల్ బెల్ట్ వ్యాప్తంగా కార్మిక చైతన్య యాత్ర**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఫిబ్రవరి 13 :** సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడం ప్రధాన లక్ష్యం... అలాగే థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తులను పెంపొందించుకోవడం కూడా తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ అన్నారు. గురువారం రామగుండం రీజియన్ లోని 11 ఏ, బొగ్గు గని, ఓపెన్ కాస్ట్-5, ఓసిపి-3 గనులను సందర్శించారు. అక్కడ గని కార్మికులతో ఉత్పత్తి ఉత్పాదకత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గని కార్మికులతో గంటలపాటు మమేకమౌతూ మాట్లాడారు. ఉత్పత్తి పెంపుకు... రక్షణ చర్యలు పాటించడం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్మికులకు వివరించారు. బొగ్గు ఉత్పత్తుల పెంపుకు అందరం ఐక్యంగా పనిచేద్దామని... పరిశ్రమ మనుగడకు కలసి కృషి చేద్దామని... నిర్దేశిత లక్ష్యాలను అధిగమించడంలో సింగరేణి పరిశ్రమను ముందు వరుసలో నిలిపేందుకు అందరం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ మాట్లాడుతూ... సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని చెప్పారు. బొగ్గు గని కార్మికుల చేతుల్లోనే సింగరేణి భవిష్యత్తు ఆధారపడి ఉందని చైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు పరిశ్రమలోని భూగర్భ ఘనులు ఉపరితల గనులలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ఎనిమిది గంటలు తప్పనిసరిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి పరిశ్రమలో పనిచేసే ప్రతి కార్మికుడు సమయాన్ని వృధా చేయకుండా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయాలని బలరాం నాయక్ సూచించారు. సింగరేణి బొగ్గు పరిశ్రమ ఉండడం మూలంగానే తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న లక్షలాది కుటుంబాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్నాయని... దేశానికి వెలుగులను అందించే విషయంలో బొగ్గు పరిశ్రమ ఎంతో కీలకంగా పనిచేస్తుందని సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ స్పష్టం చేశారు.బొగ్గు గని కార్మికులలో పూర్తిస్థాయి అవగాహనను పెంపొందించడంతోపాటు ఉత్పత్తుల పెంపుకు వారితో స్వయంగా కలిసి తీసుకోవాల్సిన నిర్దిష్టమైన నిర్ణయాలపై పరిపూర్ణంగా చర్చించేందుకే సింగరేణి వ్యాప్తంగా కార్మిక చైతన్య యాత్ర చేపట్టినట్లు బలరాం నాయక్ వివరించారు. ఇప్పటికీ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సుమారుగా 100 శాతం వరకు అధిగమించామని మరింత బొగ్గు ఉత్పత్తులను పెంచడం మన ముందున్న ప్రధాన టార్గెట్ అని... సుమారుగా 45 రోజుల నిర్దిష్టమైన సమయాన్ని బొగ్గు ఉత్పత్తులు మరింతగా పెంచే విషయంలో బొగ్గు గని కార్మికులు ఏ మాత్రం సమయాన్ని వృధా చేయకూడదని ఈ సందర్భంగా చైర్మన్ కార్మికులకు విన్నవించారు. కంపెనీ మనుగడ కోసం పని చేయకుండా... బొగ్గు ఉత్పత్తుల పెంపుకు శ్రమ పడకుండా... గైరాజరవుతూ ఉచితంగా మాస్టర్లను పొందాలనుకోవడం తాను ఏమాత్రం సమర్థించనని, కార్మికులైన, ఉద్యోగులైన, ఎంతటి వారైనా... సమయానికి వీధుల్లోకి వచ్చి పూర్తిస్థాయి పనిగంటలను వినియోగించి బొగ్గు ఉత్పత్తులకు ప్రతి ఒక్కరు ఐక్యంగా శ్రమించాల్సిన అవసరం ఉందని బలరాం నాయక్ తేల్చి చెప్పారు. బొగ్గు ఉత్పత్తుల పెంపుకు అందరం కలిసి ఐక్యంగా పనిచేద్దామని... బొగ్గు పరిశ్రమ మనుగడకు కృషి చేద్దామని... నిర్దేశిత లక్ష్యాలను అధిగమించడంలో సింగరేణి ముందు వరుసలో నిలిపేందుకు మనమంతా ఒక కుటుంబంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సింగరేణి చైర్మన్ బలరాం నాయకులు నొక్కిచెప్పారు. బుధవారం నుండి సింగరేణిలోని శ్రీరాంపూర్, మందమరి, బెల్లంపల్లి రీజియలలో ప్రారంభమైన కార్మిక చైతన్య యాత్ర రామగుండం రీజియన్ లోని బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో చైర్మన్ బలరాం నాయక్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి చైర్మన్ వెంట సింగరేణి డైరెక్టర్లు కే వెంకటేశ్వర్లు , ఎల్వి సూర్యనారాయణ, రామగుండం సింగరేణి జిఎం డి లలిత్ కుమార్, అధికారులు గోపాల్ సింగ్ , కిరణ్ బాబు,దాసరి వెంకటేశ్వరరావు చిలక శ్రీనివాస్, వీరారెడ్డి, హనుమంతరావు, ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, రవీందర్ రెడ్డి తోపాటు యూనియన్ ప్రతినిధులు రాజ్ కుమార్, మడ్డి ఎల్లయ్య గౌడ్, ఆరెల్లిపోషం, కవ్వంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

### యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన

# లక్ష్యాలను భద్రతతో సాధించాలి : సి అండ్ యం.డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు.గురువారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఓ సిపి-1, ఓసిపి-2, అడ్రియాల లాంగ్ వాల్ గనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ గారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యో గులు అందరూ తమ కేటా యించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు.సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు .గనులలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలని, గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్త, క్వాలిటీ జనరల్ మేనేజర్ డి.బైద్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఎస్వో టుజియం జి.రఘుపతి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు,కె. యాదయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.నాగేశ్వర రావు, ఉదయ్ హరిజన్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండు గంటలు పారాయణం చేసిన కల్యాణి

**-అమ్మవారి వస్త్రాలు సమర్పించిన ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 13 :** పన్నెండు గంటలపాటు ఏకదాటిగా అఖండ లలితామాత సహస్రనామ స్తోత్ర పారాయణం చేసిన సుహాసిని వుటూరి కళ్యాణి ని పలువురు అధ్యాత్మికులు అభినందించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత దేవాలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన ఉటూరి కళ్యాణి ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అశేష భక్తుల సమక్షంలో లలితామాత సహస్ర నామ పారాయణం చేసి అందరితో శభాష్ అనిపించుకుంది. కళ్యాణి 12 గంటల పాటు చేసిన సహస్ర నామ పారాయణం హాజరైన భక్తులను భక్తి పారవశ్యంలో ముంచారని కొనియాడారు.పొలాస ఆలయ పౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య గురువారం అభినంధించి కళ్యానికి అమ్మవారి వస్త్రాలు సమర్పించి భవిష్యత్ లో మరింత ఉన్నతంగా అమ్మవారి సేవలో పునీతం కావాలని ఆశీర్వధించారు. అలాగే కళ్యాణిని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, సుహాసీనులు పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, చింత రోజా, బొడ్డు వనిత, రుచిత, గోపతి స్వప్న, చెట్ల జానకి,దీప,అర్చన, వనజ తదితరులు అభినందనలు తెలిపారు.

## సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# జాతీయ మహిళా దినోత్సవం

**-36 మంది విశిష్ట వయోధిక మహిళలకు సన్మానాలు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఫిబ్రవరి 13 :** తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వ హించారు.గురువారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కందునూరి అనసూర్య,దేవేంద్రమ్మ,బాలక్ష్మి, బోబ్బాటి కరుణ,ఏ.విజయ లక్ష్మి,సంధ్య, అనసూయ, హేమలత,,ప్రభావతి, తదితర 36 మంది విశిష్ట వయోధిక మహిళలను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా పట్టు శాలువాలతో,మెమోంటో లతో సన్మానించారు.మహిళల హక్కులు, భాద్యతలు అంశంపై ,వయో వృద్ధుల సంరక్షణ చట్టం పై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి. హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, కోశాధి కారి వెలుముల ప్రకాష్ రావు,,ఆర్గనై జింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావ్, కె.సత్యనారాయణ,నాయకులు దిండి గాల విట్టల్,గడ్డం మారుతి,కుంటాల కిషన్, కొక్కుల నారాయణ,వేముల దేవరాజం,ఉప్పుగళ్ల మురళీధర్,దేవేందర్ రావు,ఎం.డి. యూసూఫ్,ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, దేవేందర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,,మహిళా ప్రతినిధులు కరుణ,బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్థంభంపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**-గోవిందనామ స్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంబంపల్లి గుట్టపై గుహలో స్వయంభూ వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా జరుగు తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురు వారంసాయంత్రంఅత్యంత ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అర్చకులుగుట్టపైనుండి క్రిందకు తీసుకువచ్చిన శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు అందంగా అలంకరించిన రథంపై ఆశీనులై భక్తజనులమధ్య ఊరేగుతుంటే గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఉత్సవ మూర్థులనుదర్శించు కొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు .గురువారం ఉదయం నుండే గుట్టపై నున్న ఆలయాని కి స్వామి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. చుట్టుపక్కల గ్రామాలతోపాటు దూర ప్రాంతాల నుండి భక్తులు స్వామి దర్శనం కోసంపోటెత్తారు.అత్యధికంగా భక్తులు రావడంతో ఆలయ ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆదివారం ప్రత్యేక పూజ లు,కళ్యాణోత్స వంతోప్రారంభమై న బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఎద్దులబండ్లపోటీలతో ముగియ నున్నాయి.రథోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు చింతల రాజయ్య, ఆలయ అర్చకులు పవన్ కుమా ర్, గ్రామ ప్రముఖులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## సీఐకి బీజేపీ నాయకులు డాక్టర్ రఘు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 13 :** భారత కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎంపికవగా గురువారం బీజేపీ సీనియర్ నాయకులు, నిత్యాసాయి చార్టిబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రఘు, ప్రముఖ వైద్యులు సాగర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆకుల లింగా రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. పోలీస్ శాఖలో అందించిన సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువాలు, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

## కరీంనగర్ జగిత్యాల ప్రధాన రోడ్డుపై యాక్సిడెంట్




**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఫిబ్రవరి 13 :** మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వస్తున్న డీసీఎం.. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న లారీ, ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో డీసీఎం ముందు భాగం దెబ్బతిన్నది. డీసీఎం డ్రైవర్. బస్సులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న సందర్భంలో మరొక లారీ పక్కనున్న కారును ఢీ కొట్టడం జరిగింది దాదాపుగా రెండువైపులా మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## మిషన్ భగీరథ పైప్ లీకేజ్

**-చెత్త చెట్లతో నిండిన మిషన్ భగీరథ ట్యాంక్ ఆవరణం**



**చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 13 :** జగిత్యాల పట్టణంలోని తారకరామ్ నగర్ 48 వార్డ్ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్ల పైపు లైన్ లీకేజీ అవ్వడంతో అవే నీరు ప్రజలు తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. వారం రోజుల క్రితం మిషన్ భగీరథ పైపులు మరమ్మత్తు చేయగా అక్కడక్కడ లీకేజీ చూసుకోకుండా పైప్లైన్ పని చేయడంతో అది కాస్త మురికి నీరుగా మారి ప్రజలు తాగని పరిస్థితుల్లో అయంమయంలో ఉన్నారు. అదికాక మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద చెత్త చెదారం చెట్లతో పరిశుభ్రత లేనందువలన దోమలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లింకుతో పాటు పారిశుధ్యం పై దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్న నిందితుని అరెస్టు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 13 :** కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్న నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెట్పల్లి సర్కిల్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడి నిందితుడైన బానోత్ శేషు కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకొని తిరగడంతో అతనిపై నాన్ బెయిలెబుల్ వారెంటు జారీ అయింది. కోర్టు ఆదేశాల మేరకు జిల్లా




ఎస్పీ అశోక్ కుమార్ సూచనలతో నిందితున్ని పట్టుకోవడానికి మెట్పల్లి డిఎస్పీ రాములు మెట్పల్లి ఎస్ఐ-2 రాజు నాయక్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కానిస్టేబుళ్లు రమణ. జిలేందర్ తో ఒ బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ రాష్ట్రంలో ఉన్నట్లు తెలుసుకున్నారు. నిందితుడు శేషును చాకచక్యంగా పట్టుకొని గురువారం కోర్టు హాజరుపర్చినట్లు తెలిపారు. నిందితునిపై మెట్పల్లి పిఎస్ 2, ఇబ్రహీంపట్నం పిఎస్ఐలో 6, మల్లాపూర్, కోరుట్ల, కథలాపూర్ పిఎస్ ఒక్కోక కేసు నమోదైంది. నిందితున్ని పట్టుకోవడంతో కృషి చేసిన సీఐ నిరంజన్రెడ్డి, మెట్పల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్,రాజు నాయక్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్, మల్లాపూర్ ఎస్ఐ రాజా, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# మిల్లర్లు డిఫాల్ట్ డబ్బులను మార్చి 31లోగా చెల్లించాలి

**-దించుకున్న ధాన్యానికి 10శాతం బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందే**

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** మిల్లర్లు డిఫాల్ట్ డబ్బులను మార్చి 31 లోగా మిల్లర్లు చెల్లించాలని, ఈ నిబంధనను ఖచ్చితంగా పాటించాల్సిందేనని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, టాస్క్ ఫోర్స్ అధికారులు,



డిఫాల్ట్ అయిన మిల్లర్లతో అదనపు కలెక్టర్ బిఎస్ లత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019-2020 నుండి 2023-2024 సంవత్సరంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు 25శాతంతో కలిపి వారికి మార్చి 31 తేదీలోగా డిఫాల్ట్ అయిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. డబ్బులు చెల్లించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్, 2024-25 సంవత్సరం దించుకున్న ధాన్యానికి సంబంధించి 10 శాతం బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లకు ఇదే చివరి అవకాశమని, స్టేట్ పుల్ బియ్యం పెట్టుకునేందుకు చివరి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించాలని, నిబంధన పాటించని యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్ డిఎస్ఓ, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్తయిన ఉచిత కంటి ఆపరేషన్లు

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 13 :** గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో మంగళవారం చందోలి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్ ప్రారంభించగా భారీ స్పందన లభించింది. ఈ కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి రాగా 180 మందిని పరీక్షించగా 49 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిలో 43 మందికి కంటి వైద్యులు ఆపరేషన్ నిర్వహించగా విజయవంతంగా పూర్తయింది. వీరినిలయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి వారు తిరిగి అదే గ్రామానికి గురువారం బస్సులో పేషంట్లను తీసుకువచ్చి దింపారు.కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్లు విజయవంతం కావడం పట్ల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సాయిని నరహరి వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మెన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి సాతాల సత్యనారాయణ రీజనల్ చైర్మన్ తాడూరు సత్యనారాయణ బొల్లం రమేష్ చంద్రశేఖర్ సట్ట సురేష్ ఇంకా మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ బాల భక్తుల కిషన్ మాజీ ఎంపిటిసి చింతం అశోక్ ఓరుగంటి అశోక్ రావు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడవోపై అవగాహన

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 13 :** ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుంటూ దేశ ప్రగతికి రథచక్రాలుగా మారాలని వారి అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశ్విని పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో



కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లలకు మానసిక ఆరోగ్యం మరియు ప్రేరణ అంశాల పైన అవగాహన కల్పిస్తూ నేటితరం విద్యార్థులు ఆకర్షణలకు లోనవుతున్నా రని, మొబైల్ ఫోన్, ప్రేమ ఆకర్షణలోకి లోనవుతున్నారని, ఆడపిల్లలకి సేఫ్ టచ్ అండ్ సేఫ్ టచ్ గురించి చెబుతూ వారిక విద్యకి అభివృద్ధికి తోడ్పడే విధంగా చదువుని కొనసాగించాలని వివరించారు. బాల్య వివాహాల వచ్చే నష్టం బాలల హక్కు అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమం లో మెట్పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులు రఘుపతి రావు,మహిళా సాధికారత కేంద్రం చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ మానస, టెండర్ స్పెషలిస్ట్ గౌతమి ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** జగిత్యాల పట్టణంలోని సుతారీ పేటకు చెందిన మహమ్మద్ ముక్తార్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి అక్కడ గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం ముక్తార్ మృతదేహం స్వస్థలానికి అంత్యక్రియలు పూర్తి కాగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రభుత్వపరంగా మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అహ్మద్, ఫెరోజ్, జావిద్ హైదర్, తాహేర్, జమీల్ తదితరులున్నారు.

## నిందితునికి ఏడాది జైలుశిక్ష, జరిమానా

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 13 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన కేసులో ఆరుముల్ల మధుసూదన్ అజాగ్రత్త హర్వేస్టర్ నడపడంతో మోతె గ్రామానికి చెందిన కల్లెడ సత్తయ్య ఆవే వ్యక్తి కాలుపై నుండి హర్వేస్టర్ వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. సత్తయ్య జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం కేసు విచారణలో భాగంగా సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి శ్రీనిజ కోహెర్కర్ నిందితుడైన ఆరుముళ్ల మధుసూదన్ కు ఒక్క ఏడాది జైలుశిక్ష, రూ. 1100 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## ఓటర్ లిస్ట్ పరిశీలన



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 13 :** మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ నరసింహరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాబోయే ఎన్నికలపై ఓటర్ లిస్ట్,పోలింగ్ స్టేషన్ అభ్యంతరాలపై సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ లిస్ట్,పోలింగ్ స్టేషన్ ల పై అభ్యంతరల గురించి సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ లిస్ట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, భాజపా మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డీ,బోగ గంగాధర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్‌పై రాజకీయ పార్టీల సమావేశం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 13 :** ఎన్నికల నిర్వాహణలో భాగంగా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయం లో గురువారం డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ పై అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయ కులతో సమావేశం ఏర్పాటుచేసి స్థానిక ఎన్నికలకోసంతీసుకొంటు న్న ఏర్పాట్లనుమండలఅభివృద్ధి అధికారి వివరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఏస్, బిజెపి తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

**-పూర్తి పని గంటలు విధినిర్వహణకు వెచ్చించాలి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి పూర్తిస్థాయి పనిగంటలకు విధినిర్వహణ కు వెచ్చించాలని సింగరేణి సంస్థ సి అండ్ ఎండి నునావత్ బలరాం నాయక్ అన్నారు.గురువారం రామగిరి మండలం పరిధిలోని ఆర్జీ టు ఏరియా లో సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ ఆర్జీ 2 ఏరియాలో చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్ మరియు డైరెక్టర్ల పర్యటన చేశారు.సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం బిఆర్ఎస్ , డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి. సూర్యనారాయణ ప్లానింగ్ & ప్రాజెక్ట్ కె వెంకటేశ్వర్లు ఆర్జీ 2 ఏరియా ఓసిపి3 కృషిభవన్ లో ఉద్యోగులతో సమావేశమైనారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయము పెంచాలని చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు.నిర్దేశిత, రక్షణతో కూడిన మెరుగైన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఉద్యోగులతో చైర్మన్ మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఓసిపి3 గనికి కేటాయించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని, రక్షణ ఉత్పత్తి అనేవి రెండు కళ్లలా భావించాలని డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు.గుత్తేదారుల యంత్రాల కన్నా మెరుగైన యంత్రాలు, అనుభవం కలిగిన ఉద్యోగులు ఉన్న మనం వారి కంటే అత్యాధిక లక్ష్యాలను సాధించాలని ప్లానింగ్ & ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు అన్నారు.ఈకార్యక్రమములో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య , జీఎం రక్షణ ఆర్జీ రీజియన్ కె.హెచ్ఎన్ గుప్తా, జీఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్ ఖైద్యా , ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ నర్సింహులు, బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్అధికారి మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (వర్క్ షాప్) ఎర్రన్న, డిజిఎం (సివిల్) ధనుంజయ, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (పర్సనెల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి బుక్య దేశాయి, గని మేనేజర్ భారత్ కుమార్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారులు రాజు, అజీజ్, మరియు యూనియన్ నాయకులు వైవి రావ్,శంకర్ నాయక్, శ్యాంసన్, రాజరత్నం, అన్నారావ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమానికి కృషి చేస్తా

**-ఖబ్రస్తాన్ నిర్మాణానికి భూమి కేటాయింపు**
**-ముస్లింలకు ఇచ్చిన మాట నెరవేర్చడం జరిగింది**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** పెద్దపల్లి పట్టణంలోని ఫారన్ మసీద్లో గురువారం ముస్లింలు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ.. గతంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన మాట ప్రకారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ శివారులో ఖబ్రస్తాన్ (స్మశానవాటిక) నిర్మాణం కోసం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత భూమి కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఖబ్రస్థాన్ కు రెండు ఎకరాల భూమి మంజూరు అయ్యిందని ప్రకటించారు. అనేక సార్లు అధికారులతో వెంటపడి ముస్లింల కోరిక నెరవేర్చామని పేర్కొన్నారు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దపల్లి ముస్లిం మైనార్టీలు ఖబ్రస్థాన్, షాదీ ఖానా, డిగ్రీ కళాశాల, బైపాస్ రోడ్డు, బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల కోరిక, అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తున్నట్లు తెలిపారు.ఖబ్రస్తాన్, పెద్దపల్లి పట్టణంలో బస్ డిపో మంజూరు చేయించడం జరిగిందని, మార్చి తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తి అయ్యాయని, మే మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఖాబ్రస్థాన్ కోసం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని 1072 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల స్థలం ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే మంత్రిమండలి ఆమోదంతో మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అలాగే షాదీ ఖానా కోసం పది నుండి 15 గుంటల స్థలం కేటాయించే ప్రయత్నం చేస్తున్నామని, డిగ్రీ కళాశాల నిర్మాణానికి సైతం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకు ముందు ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు ఎమ్మెల్యే విజయ రమణారావుని పూలమాలలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పై కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప,మున్నా భాయ్,ఎంఏ హై జావిద్,ఎం ఏ ఖలీల్, ఆరిఫ్ మరియు సయ్యద్ మస్రత్,షాకీర్, ఎంఏ మొయిద్,ఇంతియాజ్ ఖాన్,అంజద్ అలీ,ఎండి నాజీమ్,షేక్ అజ్గర్ ఎండి సాజిత్ ఎండి మసూద్ ఎండి కాజా పాషా, అస్లాం,ఎండి ముస్తాక్ జమీర్ అబ్బు రహీముద్దీన్, సర్వర్, మిరాజ్, నదీమ్,ముక్తి ఇస్తే ఖాన్ మరియు ఇమ్రాన్ సాహెబ్ మరియు ముస్లిం సోదరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత ఉత్తర్వులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్లో దత్తత ఉత్తర్వులు అందజేశారు. శిశు గృహ నుండి ఐదుగురు మగ శిశువులను, నలుగురు ఆడ శిశువులను వరంగల్, సిద్దిపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, నల్గొండ జిల్లాలకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. వీరందరికీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కక్ర సబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, పిఒ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సోషల్ వర్కర్ రాజేష్, రమాదేవి పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ పాయింట్లో తనిఖీలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** మానకొండూరు మండలం ఊటూరులోని ఇసుక రిచ్ పాయింట్ వద్ద రవాణా, రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు గురువారం తనిఖీలు చేశారు. రీచ్ రికార్డులను పరిశీలించారు. ఇసుక యార్డుకు వాహనాలు వెళ్లే దారిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అనుమతి కంటే ఎక్కువ లోడును తరలిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలను నిరంతరం తనిఖీ చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, ఎంవిఐ రవి కుమార్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వర్ రావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో ఎద్దు మృతి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 13 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన దాట్ల మల్లయ్య తన ఎద్దు గడ్డిమేస్తుండగా విద్యుత్ షాక్ గురై మరణించడం జరిగినది. ఎద్దుల సుమారుగా 75 వేలు ఉంటుంది. తన వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని, ఎద్దు మరణించడం వల్ల రోదించారు. విద్యుత్ ట్రాన్సారం చుట్టూ కంచ నిర్మించకోవడం వల్లనే ఎద్దు షాక్ గురి కావడం జరిగింది. విద్యుత్ అధికారం నిర్లక్ష్యం వల్ల మూగజీవి మరణించడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ, అధికారులు ఆదుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 13 :** మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ అనే యువరైతు చింత చెట్టు పైనుండి పడి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా సంపత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం సంపత్ మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.సంపత్ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు ఇలా మృతి చెందడం పట్ల చాడ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అదైర్య పడొద్దని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని చాడ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు.ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్న మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.పరామర్శించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, గ్రామ కార్యదర్శి బోయినీ వల్లభాయ్ పటేల్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు విలాసాగరం అంజయ్య,కార్యవర్గ సభ్యులు బోయినీ సంజీవ్,సూరం ఐలయ్య, తదితరులు ఉన్నారు.

# సదరం సర్టిఫికెట్ల అవకతవకలపై సిబిసిఐడికి ఫిర్యాదు చేస్తాం

**-ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** సదరం సర్టిఫికెట్ల అవకతవకలపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని మేము చేసే పనులకు మాత్రం ఏ లెక్క లేదు.. అన్న చందంగా జిల్లా రూరల్ డెవలప్మెంట్ అథారిటీ (డిఆ ర్డీఏ) అధికారులు సంబంధిత సూపిరింటెం డెంట్ వ్యవహరిస్తున్నారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదరం సర్టిఫికేట్లలో లక్షల రూపాయల కుంభకోణంపై సిబిసిఐడి విచారణ జరిపించాలని తాము మొదటి నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.అధికారు లందరూ లక్షల రూపాయలను పప్పుబెల్లంలా పంచుకున్నారని, కంచే చేను మేసిందని,ప్రశ్నించారు. పాత్రధారులు, సూత్రధారులు అందరూ ఆ శాఖలోనే ఉన్నారని ఆరోపించారు. ఒక డిపార్ట్మెంట్ వారు తప్పు చేస్తే వేరే డిపార్ట్మెంట్ అధి కారితో పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి స్తారని, కానీ దానికి విరుద్ధంగా ఈ విచారణ జరిగింద న్నారు. నిబంధనల ప్రకారం సదరం క్యాంపు 200 మందికి మాత్రమే స్లాట్ బుకింగ్ విధానం ఉంటుందని, కానీ దానికి భిన్నంగా హుజురాబాద్ లో సదరం క్యాంపు ఆకస్మికంగా నిర్వహించడంలో ఆం తర్యం ఏంటని ప్రశ్నించారు. అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు నేతృ త్వంలో జరిగిన విచారణ కమిటీ గత యేడాది జనవరి 2021 నుంచి 2022 ఫిబ్రవరి వరకు విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక సమర్పించిందని, కానీ హుజురాబా ద్లో జరిగిన సదరం సర్టి ఫికెట్లపై విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుప త్రిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేట్లు లక్షల రూపా యలు వసూలు చేశారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారు లను బయటకు లాగాలన్నారు. ఇకనైనా సంబంధిత అధికా రులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

### స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో

# స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి ప్రశంసనీయం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని , దేశాన్ని , పౌరులను అన్ని విధాలుగా స్వతంత్రంగా, స్వావ లంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థుల కు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా



మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావ లంబి వైపు భారత్ ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్,నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయికృష్ణలు మాట్లాడుతూ పెట్టుబడి,ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీ యంగా పెంచుకోవచ్చన్నారు . ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ , భారతదేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయా ణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మ నిర్భర్ భారత్ అవకాశాల అంతరం గాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తల ను ప్రోత్సహించే లక్ష్యంతో , చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించడం జరుగుతుంద న్నారు. సెమినార్ సభాధ్యక్షులు , రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ సి. ఎ. నిరంజనాచారి, వి హెచ్ పి ప్రాంత టోలిసభ్యులు ఊట్కూరిరాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు.భారతదేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. అనుసరిం చాల్సిన విధానాలను, సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

## హైన దాడిలో లేగదూడ మృతి

**-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు విజయలక్ష్మి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 13 :** మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కంది విజయలక్ష్మి వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లేగదూడపై హైన దాడి చేసి హతమార్చినట్లు బాధిత రైతు విజయలక్ష్మి బోరున విలపిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు విజయలక్ష్మి మాట్లాడుతూ బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన రెండున్నర సంవత్సరాల లేగదుడపై గురువారం తెల్లవారుజామున హైన దాడి చేసి చంపిందన్నారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని చేరవేసినట్లు పేర్కొన్నారు. దాదాపు 25వేల రూపాయలు విలువ చేసే లేగదుడ మృతి చెందడంతో తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కంది విజయలక్ష్మి కోరారు.

## వేటకు వెళ్లిన ఉగ్ర నరసింహుడు



**చురకలు విలేకరి,బీర్ పూర్ ఫిబ్రవరి 13 :** బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నిత్య హెూమము,బలిహరణము నిర్వహించి స్వామివారినీ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను అశ్వం మీద ఆసీనులు చేసి సమీప (గుర్రపు డెక్క) అడవుల్లోకి ఊరేగింపుగా తీసుకువెళ్లి పారేట్ ఉత్సవము వేటకు వెళ్లే ఘట్టాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారు కళ్యాణ అనంతరం అమ్మవారితో కలిసి సమీప అడవుల్లోకి వెళ్లి అక్కడి వనజాతి ప్రజలను వన్య ప్రాణుల నుండి రక్షించడానికి వేటకు వెళ్లి పులిని సంహరించారని ఈ కార్యక్రమం గురించి ఆలయ అర్చకులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్యులు, మధుకుమారాచార్యులు, చిన్న సంతోషచార్యులు, హేమంత్ ఆచార్యులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించేది ఎప్పుడో..?

**-విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**-బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 13 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయిన విద్యాశాఖకు మంత్రిని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని బిఆర్ఎస్వి గొల్లపల్లి మండల అధ్యక్షులు ఆవారి చందు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ చోరువతో ధర్మపురి నియోజకవర్గానికి అగ్రికల్చర్ కాలేజీని కొప్పుల ఈశ్వర్ మంజూరు చేయించి 3 సెప్టెంబర్ 2023న అప్పటి మంత్రులు కేటీఆర్ కొప్పుల ఈశ్వర్ లు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కాలేజీ నిర్మాణం కోసం వెల్గటూర్ మండలం స్తంబంపల్లి శివారులో 40 ఎకరాల స్థలం కూడా కేటాయించారని, ఈ స్థలంలో కాలేజీ ఏర్పాటు చేయకుండా ఈ కాలేజీని జగిత్యాలకు తరలించారన్నారు. జగిత్యాల జిల్లాకు మంజూరైన నవోదయ పాఠశాల కోసం ధర్మపురి మండలం నేరెళ్ళ లో సర్వే నెంబర్ 252 లో 30 ఎకరాల స్థలం కేటాయించారని, ఈ విద్యాలయాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ తరలించాలని చూస్తున్నారని, ఈ విద్యాలయాన్ని ధర్మపురిలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కృషి చేయాలన్నారు. ఈ ప్రాంతంలోని పేద విద్యార్థుల చదువుల కోసం కొప్పుల ఈశ్వర్ 2 కోట్ల తో అంబేద్కర్ విజ్ఞాన భవన్ కోసం నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 14 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఒక మంత్రిని నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి, రాష్ట్రంలో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు.విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతభత్యాలు కూడా సరిపోని పరిస్థితి ఉందన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయి దాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికా రాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను



వైస్ ఛాన్సలర్లుగా నియమించి విశ్వవిద్యాలయాలలో కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం , మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ మాజీ ఉప సర్పంచ్ కనుకుంట్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు , దావుల రాకేష్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు సామల వీరస్వామి మండల ఉపాధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి
# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

**-శాతవాహన యూనివర్సిటీ వాకర్స్‌ను ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 13 :** పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.స్థానిక నాయకులతో కలిసి ఉదయం శాతవాహన యూనివర్సిటీ లో వాకర్స్ ను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజన్ ఉన్న నేత అని ఉద్యోగాల కల్పన విషయంలో గాని ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం గాని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించే నాయకుడని అన్నారు. ఇప్పటికే ఒక్క సంవత్సరంలో యాభై ఆరు వేల ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్, మల్లికార్జున్,అస్తపురం తిరుమల,ఊరడి లత,రజితా రెడ్డి,జ్యోతి రెడ్డి,మహాలక్ష్మి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జక్కుల, మల్లేశం,సుదర్శన్,నర్సింగం,శ్యాం సుందర్,మ్యాకల నర్సయ్య,అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయం.. ఈ ఆదర్శ దంపతులు..!

- మరణానంతరం నేత్రదానం చేయుటకు ముందుకు వచ్చిన దంపతులు
- దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా అంగీకారం
- కొడుకు, కోడలును చూసి, నేత్ర దానానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులు
- సత్కరించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరి తమ కొడుకు దివ్యాన్ష్ రెండో పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు వచ్చారుకొడుకు, కోడలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన తల్లిదండ్రులు రామినేని వెంకటేశ్వర్లు సుజాత కూడా తమ మరణానంతరం నేత్ర, దానం చేస్తామని ప్రకటించారు. ఈ రెండు జంటలు తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం అందరికీ స్ఫూర్తినిచ్చింది. అందర్నీ అబ్బురపరిచిన ఈ సంఘటన పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరిలు తమ కొడుకు దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు రాగా వారి తల్లిదండ్రులు కూడా మేము కూడా ఇస్తాం మన కుటుంబం మొత్తం ఆదర్శంగా నిలుద్దామని వారు కూడా ముందుకు వచ్చారు సందర్భంగా దంపతులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ చైర్మన్ ములుమూరు శ్రీనివాస్ డైరెక్టర్ గంట వెంకట్ రమణారెడ్డి గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సమ్మయ్య అభినందించి, దంపతులకు అభినందన పత్రం అందజేసి సత్కరించారు. అనంతరం నేత్ర, అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా నేత్ర దానం చేయడానికి ముందుకు వచ్చిన తీరు... నేటి దంపతులకు, సమాజానికి చక్కటి స్ఫూర్తి సందేశం ఇచ్చారని, చిన్నారి పుట్టినరోజు సందర్భంగా దంపతులు కూడా తీసుకున్న నిర్ణయం అభినంద నియమని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి సానా రామకృష్ణారెడ్డి తదితరులు కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. . పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆదర్శ దంపతులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ ప్రచార కార్యదర్శి వాసు కార్యదర్శి భీష్మాచారి అభినందించారు.

# సింగరేణి చైర్మన్‌కు ఓసి1 ఉద్యోగుల వినతి పత్రం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నునావత్ బలరాం ఇటీవలే నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ ఆపరేషన్స్ యల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ప్లానింగ్) ఆర్జీ3 ఓసీ1 గనిసైట్ ఆఫీస్ కు విచ్చేసిన సందర్భంగా ఓసీ1 ఉద్యోగుల పక్షాన ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పలు సమస్యలపై పరిష్కారం కోసం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మధ్య జరిగిన సంఘటనల దృష్ట్యా గనిలో పనిచేస్తుండగా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం కోసం గని వద్దనే అంబులెన్స్ ఉండేలా ఏర్పాటు చేయించాలని, ఎప్పుడు సింగరేణిలో మొదటి స్థానంలో ఉండే ఓసి1 గనిలో టార్గెట్ కు మించి పని చేస్తున్నప్పటికీ ఇన్సెంటివ్ లేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఇన్సెంటివ్ వచ్చేలా చర్యలు చేపట్టాలని, ఉద్యోగుల కొరతతో కష్టపడి పని చేస్తున్నప్పటికీ ష్లేడే పీహెచ్డీలలో ఎక్విప్మెంట్ ఐడీల్ ఉండకుండా, పనులలో ఎన్ 3 ఎన్ 2 అడ్డంగా ఉంది కావున వాటిని వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని, దిగిపోయే కార్మికులకు వారి పదవి విరమణ రోజున వారికి రావలసిన అన్ని డబ్బులు, సిపిఆర్ఎంఎస్ కార్డుతో సహా ఇప్పించే ఏర్పాటు చేయాలని, 8వ కాలనీలో వారం రోజుల నుండి నీళ్ల సమస్య చాలా తీవ్రంగా ఉండి వేసవి కాలం రాకముందే నీటి కొరతతో రోజువారి నీటి సప్లై జరిగేలా చర్యలు చేపట్టాలని, ఆర్జీఓసి1 లోని అన్ని సెక్షన్ లో డిపార్ట్మెంట్లలో కార్మికుల భర్తీ లేక తీవ్రంగా పని ఒత్తిడితో పనిచేస్తున్న కారణంగా వెంటనే టెక్నీషియన్స్, జనరల్ మజ్దూర్ భర్తీకై చర్యలు తీసుకోవాలని, గత చలికాలంలో వార్మ్ కోట్స్ కొరత పేరుమీద చాలామందికి వార్మకోట్స్ ఇవ్వలేదని, గతంలో వర్షాకాలంలో కూడా వాన కోట్లు ఇవ్వలేక దాట వేసినందుకు ఓసిలో పనిచేస్తున్న అందరి ఉద్యోగులకు చలికోట్లు, వాన కోట్లు ఇవ్వాల్సింగా కోరారు, కొత్తగ్రేడర్లు, ట్యాంకర్లు వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలని, మొబైల్ రెస్ట్ షెల్టర్లను వెంటనే ఏర్పాటు చేయించాలని, సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖని రోడ్డులో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు రిపేరు చేయించాలని లైట్స్ కూడా ఏర్పాటు చేయించాలని, వేసవికాలం సమీపిస్తుండడంతో ఎండలు బాగా కొడుతున్న తరుణంలో వెంటనే చల్లని నీరుకై ఫ్రిజ్ లు, కూలర్స్ వెంటనే ఏర్పాటు చేయించాలని, క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల మెనును మెరుగుపరచాలని వినతి పత్రంలో విన్నవించారు. పెండింగ్ ఉన్న డైరెక్టర్ల నియామకాలను వెంటనే చేపట్టేందుకు కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలతో తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీ యూసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసరావు, కొలిపాక సారయ్య, సదానందం, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దామోదర్ రావు కాంతాల కిషన్ రెడ్డి, సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల మదర్స భవన నిర్మాణం శంకుస్థాపన





**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఫిబ్రవరి, 13 :** పట్టణంలో దీని మదర్స బాలికల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రసిద్ధి చెందిన మత గురువు మౌలానా సయ్యద్ అహ్మద్ నద్వి నక్ష బంది గారి చేతుల మీద శంకుస్థాపన జరిగిన సందర్భంలో అతిథులు ము ఫ్తీ మహమ్మద్ గయాస్ మొయినుద్దీన్ తోపాటు హుజురాబాద్ జామి మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ సలీం వర్కింగ్ కమిటీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నవాబ్ ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ అఫ్సర్ సిరాజ్ మహమ్మద్ ఫయాజ్ సయ్యద్ అబ్దుల్లా సయ్యద్ అజీమ్ మహమ్మద్ అప్సర్ మహమ్మద్ లడ్డు హుజురాబాద్ డివిజన్ జమాత్ హులేమా అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బిగ్ మహమ్మద్ సోయల్ మహమ్మద్ షాకీర్ మహమ్మద్ నయీమ్ మిర్జా జమీల్ బేగ్ మహమ్మద్ జాకీర్ మహమ్మద్ నజీరుద్దీన్ మహమ్మద్ అన్వర్ మహమ్మద్ నసీరుద్దీన్ మహమ్మద్ హబీబ్ మమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మహమ్మద్ ఫయాజ్ మహమ్మద్ అబ్బు మహమ్మద్ సాబీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు
# వివిధ పార్టీల వారు సహకరించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 13 :** కమాన్ పూర్ మండలంలోని వివిధ పార్టీల నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకరించాలి అని తహసిల్దార్ ముస్త్యల వాసంతి, ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా కలిసి ఎన్నికలను సజావుగా సాగేలా చూడాలని అన్నారు. పలు నాయకుల వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు మాట్లాడుతూ ఓటర్లకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అలాగే పోలింగ్ బూత్ లలో విద్యుత్ దీపాలను పెట్టి తగిన వెలుతురును ఉంచాలని పేర్కొన్నారు. వికలాంగుల కొరకు వీల్ చైర్లు పెట్టాలని వేసవిని దృష్టిలో పెట్టుకొని చల్లటి త్రాగునీటిని ఏర్పాటు చేయాలని వివిధ బూతుల్లో ఓటర్లు ఎక్కువ ఉన్నచో మరికొన్ని పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లారపు వరుణ్, కాంగ్రెస్ నాయకులు చింతపండు మధు, సాగి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్ తో పాటు మండల పరిషత్ అసిస్టెంట్ వంశీ పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-విద్యుత్ శాఖ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి, ఫిబ్రవరి 13 :** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన విద్యుత్ సరఫరా పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 266 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని, పెండింగ్ ఉన్న 47 అంగన్వాడి కేంద్రాల పనులు 3 రోజులలో పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26 అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా లైన్ వేసి విద్యుత్ సరఫరా కల్పించాలని, ఈ పనులను వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ పెద్దపల్లి మాధవరావు, మంథని డీఈ ప్రభాకర్, పెద్దపల్లి డిఈ తిరుపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య

**-ఫిబ్రవరి 14... దామోదరం సంజీవయ్య జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిర స్మరణీయుడు దామోదరం సంజీవయ్య.దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు.దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు.1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు.1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు.సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు.లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహాలక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పని చేశారు.సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు.1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టు కొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీ నామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరపున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది.టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు.1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరాబాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు.1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి 1970 ఫిబ్రవరి 18 – 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు.1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.

# పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటాం




**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (హైదరాబాద్,)ఫిబ్రవరి 13 :** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. గురువారం హెచ్ఐసీసీ నోవోటెల్ లో నిర్వహించిన హైబిజ్ టీవీ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పించినట్లు వివరించారు. రాష్ట్రాభివృద్ధికి యువ నాయకత్వం చోదక శక్తిగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉంటుందన్నారు. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గా తెలంగాణను మార్చేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పారిశ్రామికవేత్తలను కోరారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, టీజీఐఐసీ ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి, హైబిజ్ టీవీ & తెలుగు నౌ ఎండీ ఎం.రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు

**- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**
**- వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**చురకలు విలేఖరి,వేములవాడ, ఫిబ్రవరి, 13 :** రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు... గురువారం వేములవాడ పట్టణంలో పట్టభద్రుడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ఆది శ్రీనివాస్ తో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు..పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సర కాలంలో జరిగిందని .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందని .. పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మళ్ళీ గత పదేళ్లుగా డిఎస్సీ వేయలేదని ..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిఎస్సీ వేశామని గుర్తు చేశారు ..పదేళ్ల లో టిఆర్ఎస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని..కానీ కాంగ్రెస్ వచ్చాక పది నెలల్లో 55వేల ఉద్యోగాలు ఇచ్చినట్లుస్పష్టం చేశారు..ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోగానే రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయని..ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ గా భావించి రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఫైనల్ గా భావించాలని పేర్కొన్నారు . కాంగ్రెస్ శ్రేణులు ప్రతి పట్టభద్రుని దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పట్టభద్రులు సానుకూలంగా ఉన్నారని.. పట్టభద్రుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పరిష్కారమవుతాయని.. ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం కోసం గత నాలుగు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాలలో నరేందర్ రెడ్డి పర్యటించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు స్థానికులు కాదని నరేందర్ రెడ్డి మాత్రం స్థానికంగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడని అన్నారు రేవంత్ రెడ్డి హాయంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.